


శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు : 12

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జైపూర్: సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల నీటి ప్రవాహం దిగువకు చేరుతాయని ప్రాంత ప్రజలందరూ గమనించి అప్రమత్తం కావాలని తహసిల్దార్ వనజ రెడ్డి,(ఆర్ డబ్ల్యు ఎస్) (డి ఈ) విద్యాసాగర్ అన్నారు,జైపూర్ మండలంలోని వేలాల గ్రామాన్ని గురువారం వారు పుష్కరఘట్ వద్ద వరద పరిస్థితి ని పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు,గోదావరి ప్రాంత సమీపానికి ఎవరు రాకూడదని చాపలు పట్టేవారు లేదా మేకలు మేపడం పశువుల కోసం వచ్చి ప్రమాదంలో చిక్క కూడదని హెచ్చరించారు.

# అధ్వానంగా గ్రామీణ రోడ్లు

### ముసురువానతో బురదమయంగా రోడ్లు

### అత్యవసర సేవలకు స్వస్తి.. ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణులు

కౌటాల సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:





జిల్లాలో గ్రామీణ రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. చినుకు పడితే చాలు చిత్తడిగా మారి ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నాయి. జిల్లాలో మారుమూల గ్రామాలు నేటికీ కనీసం మెరుగైన రహదారులకు నోచుకోని దుస్థితి నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వర్షం వస్తే చాలు భయంగుప్పిట్లో మగ్గాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక అత్యవసర పరిస్థితుల్లో దేవుడిపై భారం వేయాల్సిందే. గ్రామాల్లో డయేరియా, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే వైద్యశిబిరాలు నిర్వహించేందుకు 104, 108 వాహనాలు సైతం వెళ్లలేని దయనీయ దుస్థితి నెలకొంది. పాలకులు ఇస్తున్న హామీలు బుట్టదాఖలవుతున్నాయి. రెండురోజులుగా జిల్లా అంతట కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లన్నీ బురదమయం కావ డంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**గ్రామీణ రోడ్లు అధ్వానం..**

జిల్లాలో వందలాది గ్రామాలకు వాగులు, వంకల గుండా, అడవుల గుండా ప్రయాణించాల్సిన దుస్థితి. ప్రధానరహదారుల నుంచి గ్రామా లకు వెళ్లే రోడ్లతోపాటు అంతర్గత రహదారుల వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో నేటికీ పల్లెలు అభివృద్ధి నోచుకోవడం లేదు. జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించిన అధ్యయనంలో మొత్తం 335గ్రామపంచాయతీల పరిధిలోని 449గిరిజన గూడాలకు అసలు రోడ్డు సౌకర్యం లేనట్లుగా గుర్తించారు. ఇందులో ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అత్యధికంగా 305గ్రామాలు ఉండగా సిర్పూర్ నియోజక వర్గంలో 144గ్రామాలకు రోడ్ల నిర్మాణం జరగాల్సి ఉన్నట్లు గుర్తించారు.

**పట్టించుకోని పాలకులు, అధికారులు..**

జిల్లాలో 15మండలాల ఉండగా అన్ని మండలాల్లో రహదారుల వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ చిత్తడిగా మారి నడవడానికి సైతం వీలు లేకుండా పోతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. జిల్లాలో ఆసిఫాబాద్ మండలంతోపాటు వాంకిడి, కెరమెరి, రెబ్బెన, జైనూర్, సిర్పూర్(యు), తిర్యాణి, లింగాపూర్, కాగజ్‌నగర్, బెజ్జూరు, దహెగాం, పెంచికలపేట, సిర్పూర్(టి) మండలాలలో రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా మారాయి.

దీంతో ఆయాగ్రామాల ప్రజలు ప్రతినిత్యం రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బురదలోనే నడుచుకుంటూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. అటు పాలకులు కానీ ఇటు అధికార యంత్రాంగం కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీలను గుప్పించినా ఎన్నికల అనంతరం వాటిని పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామీణ రోడ్ల దుస్థితి ఎక్కడవేసి గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే నాథుడే కరువుడయ్యాడని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు లేక ఇబ్బందులు..**

జిల్లాలో గ్రామీణ రహదారుల వ్యవస్థ పూర్తిగా అధ్వాన్నంగా ఉంది. వర్షాలు కురిస్తే చాలు రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి నడవ డానికి సైతం వీలు ఉండదు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామీణ రహదారులను మెరుగుపర్చడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారు. జిల్లాలో గ్రామీణప్రాంత రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు కేటాయించాలి.

-దుర్గం ప్రవీణ్,బహుజన నాయకుడు

## జీఎం స్పందించి .. సమస్య పరిష్కరించి

## యుద్ధప్రాతిపదికన పార్కు పనులు

**చిన్నారులకు అందుబాటులోకి సింగరేణి పార్కు**

**ప్రజాజ్యోతి కథనానికి స్పందన**

తాందూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)




బెల్లంపల్లి ఏరియా పరిది లోని మాదారం టౌన్ షిప్ లోగల సింగరేణి పిల్ల పార్కు దుస్థితి పై సింగరేణి ఉన్నతాధికారులు స్పందించారు . పర్యవేక్షణ లేక నిరుపయోగంగా మారిని పార్కు పై గురువారం ప్రజాజ్యోతి పత్రికల్లో కథనా ప్రచురితమయ్యాయి . ఈ కథనాల పై బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి తక్షణమే స్పందించారు . పార్కు పరిస్థితిపై స్థానిక సివిల్ అధికారులతో మాట్లాడారు . వెంటనే పార్కు నిర్వహణ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . దీంతో మాదారం సివిల్అధికారులు సిబ్బంది చే పార్కు లోని పిచ్చి మొక్కారు , గడ్డి ని యుద్ధప్రాతిపదికన తొలగించారు . వర్షం లో సైతం పనులు చేపట్టి పార్కు ను పిల్లల ఆటలకనుగుణంగా అందుబాటులోకి తేవడం తో కార్మిక కుటుంబాల్లో హర్షం వ్యక్తమైంది ..



## విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:



ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల (ఇ/మీ) పరిధిలో జరుగుతున్న నిర్మాణం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికి సరిపడా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలు స్వాహా కూలీల కేకలు






ఆసిఫాబాద్, కొమురం భీం జిల్లా ఎ సెప్టెంబర్ 25 - క్రైమ్ రిపోర్టర్, ప్రజా జ్యోతి

ఉపాధి హామీ పథకంలో చెమటోడ్చి పనిచేసిన వేలాది కార్మికుల వేతనాలు అధికారుల అవినీతి వలలో మింగిపోయాయి. నెలల తరబడి కూలీలకు ఒక్క రూపాయి కూడా అందకపోవడంతో గ్రామాల్లో ఆగ్రహావేశం వెల్లువెత్తింది. వేతనాల చెల్లింపుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలు, ఎంపీడీవోలు దోపిడీ యత్నాలు చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. “మా చెమట చుక్కలు మింగేసిన అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని కూలీలు డిమాండ్ చేశారు. బకాయిలు తక్షణమే చెల్లించకపోతే ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్‌లు, ఆందోళనలు తప్పవు అని హెచ్చరించారు.

# పీఎం జన్‌మన్‌లోని పనులన్నీ త్వరగా పూర్తిచేయాలి

## కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్.






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి ).**

పీఎం జన్ మన్ కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ కలెక్టర్లను ఆదేశించారు. పీఎం జన్ మన్ (ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం అమలుపై గురువారం ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని పలువురు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభూ నాయర్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పీఎం జన్ మన్ కింద ఆధార్ కార్డుల నమోదు, ఆయుష్ కార్డులు, జన్ ధన్ ఖాతాల వినియోగం, పక్కా గృహాల నిర్మాణం, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే స్థల సేకరణ, మౌలిక వసతుల నిర్మాణ పురోగతి అంశాలను వివరంగా తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, పీఎం జుగా, దర్తి అబా, ఆది కర్మయోగి కార్యక్రమాల్లోని అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆది కర్మయోగి కింద 9 బ్లాకులు, 32 హాబిటేషన్లలో గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ల ప్రత్యేక కార్యాచరణ అమలు పరుస్తామని చెప్పారు. అదేవిధంగా ఆది సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజన సమాజానికి నూతన అంగన్వాడీలు, వసతి గృహాలు, మల్టీ పర్పస్ సెంటర్లు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టేలా

# వాట్సప్ గ్రూప్‌లో పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్టు, రిమాండ్

ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి

ఇతర దేశంలో ఉంటూ సిల్ సి లా వాట్సప్ గ్రూపు అడ్మిన్ గా వ్య వహరిస్తూన్న నిందితుడు

ఆదిలాబాద్ రూరల్ పోలీసు లు రౌడీషీటర్ కైంచి సలీం అరె స్టు చేయగా,దానిని తప్పుపడు తూ చట్టపరంగా వ్యవహరించి న పోలీసు అధికారులను అవ మా నించేలా పోస్టులు పెట్టిన నిందితుడు

నిందితుని పై ఏప్రిల్ నెలలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కే సు నమోదు

జిల్లా ఎస్పీ సిఫార్సుతో ఇమిగ్రే షన్ అధికారులు లుక్ అవుట్ సర్క్యులర్(ఎల్ వొసి) జారీ

ముంబై అంతర్జాతీయ విమా నా శ్రయంలో డిటైన్ చేసిన అ ధికారులు

ఇరువర్గాల మధ్య గొడవలకు దారి తీసేలా పోలీసులను కిం చ పరిచేలా వాట్సాప్ గ్రూపుల నందు వాయిస్ మెసేజ్ లు, టె క్స్ మెసేజ్ లు చేసిన నిందితు డు

నిందితుని పాస్ పోర్ట్ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ లోని ఖుర్షీద్ నగ ర్ కు చెందిన షేక్ ఇర్ఫాన్ గత ఏప్రిల్ నెలలో ఆదిలాబాద్ కు చెందిన రౌడీషీటర్ కైంచి సలీం ప్రజలను భయభ్రాంతులకు గు రి చేసేలా పోస్ట్ పెట్టినందుకు అతనిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేయడం జరిగిందని, అత నిని అరెస్టు చేయడం జరిగిం దని, ఆ సంఘటన పై నింది తుడు షేక్ ఇర్ఫాన్ టాంజాని యా దేశంలో ఉంటూ ఆదిలా బాద్ జిల్లాకు సంబంధించిన సి ల్ సిలా ఆదిలాబాద్ అనే వా ట్సప్ గ్రూపు యజమాని గా వ్యవహరిస్తూ, వాట్సాప్ గ్రూ పులో పోలీసులను కించ పరి చేలా ప్రజా శాంతికి భంగం కలి గించేలా విమర్శలు చేసి ఇరు వర్గాల మధ్య గొడవలు దారి తీసేలా పోస్టులు పెట్టి నందుకు గాను అతని పై ఏప్రిల్ 15న ఆ దిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు అయిం దని, అతను ఇతర దేశంలో ఉ న్నందున జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ సిఫార్సు మేరకు అతని పై ఇమిగ్రేషన్ అధికారులు లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయ డం జరిగిందని తెలిపారు. ఈ ఘటనతో మంగళవారం టాం జానియా నుండి ముంబై అంత ర్జాతీయ విమానాశ్రయానికి రాగా, ఇదివరకే ఇతనిపై ఎల్ ఓసి జారీ అయిన విషయాన్ని గుర్తించిన ఇమిగ్రేషన్ అధికారు లు అతనిని పట్టుకొని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసులకు అందజేయడం జ రిగిందని, జిల్లా పోలీసు లకు సమాచారం ఇవ్వగా జిల్లా ఎ స్పీ ఆదేశాల మేరకు ఎస్సైపీర్ సింగ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం అతనిని పట్టు కొని అ రెస్టు చేయడం జరిగిందని ఆది లాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇతనిని గురు



వారం న్యాయమూర్తి ముందు ప్రవేశ పెట్టగా 14 రోజుల జ్యూ డిషల్ రిమాండ్ కు తరలించ డం జరిగిందని తెలిపారు. ఇది వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా గొ డవలకు దారి తీసేలా పోస్టులు పెట్టిన వారిపై చట్ట ప్రకారం చ ర్యలు తప్పవని హెచ్చరించా రు. వాట్సప్ గ్రూపులలో సోష ల్ మీడియాలో పోలీసులను కించపరిచేలా, పోలీసు విధుల కు భంగం కలిగించేలా, మనో భావాలకు దెబ్బ తీసేలా పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు తప్పవ ని హెచ్చరించారు. ఇతని వద్ద నుండి ఒక పాస్ పోర్ట్, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రా జు, ఎస్ఐ పీర్ సింగ్, విష్ణు ప్ర కాష్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## బ్రాండెడ్ బియ్యం పేరుతో

# పిడిఎస్ బియ్యం విక్రయం

ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు

ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్

నిందితుని వద్ద నుండి ఒక ఆ టో, 6 క్వింటాలు రాయితీ బి య్యం స్వాధీనం

ఆదిలాబాద్ శివాజీ చౌక్ లో ఆంధ్ర కిరాణా యజమాని అరె స్ట్

ఇదివరకే ఇతనిపై పలు కేసు లు

దుకాణం జప్తు కొరకు ఆర్డిఓకు సిఫార్సు




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని చిలుకూరు లక్ష్మీ నగర్ కు చెం దిన శివాజీ చౌక్ లోని ఆంధ్ర కి రాణా యజమాని షేక్ అ య్యూబ్ బ్రాండెడ్ బియ్యం పేరుతో చౌకధరల దుకాణం లో పేదలకు ఇచ్చే పిడిఎస్ బి య్యం విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆ దిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని శివా జీ చౌక్ ప్రాంతంలో ఆంధ్ర కిరా ణం యజమాని నిందితుడు షేక్ అయూబ్ బ్రాండెడ్ రైస్ సంచులలో పి డిఎస్ రైస్ నిం పుతూ అ మాయక ప్రజలను మోసం చేస్తున్న ఘటనలో, నిం దితుని అరెస్టు చేసినట్లు ఆది లాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడు తూ ఇతనిపై ఇదివరకే ఆది లాబాద్ పట్టణంలో పలు కేసు లలో నిందితుడుగా ఉన్నట్లు అమాయక ప్రజలను రాయితీ బియ్యం సంచులలో నింపి బ్రాండెడ్ పేరుతో అమ్ముతూ పట్టుబడడం జరిగిందని తెలి పారు. ఇతని వద్దనుండి ఆరు క్వింటల్లా రాయితీ బియ్యాన్ని మరియు ఒక ఆటోని సీజ్ చే యడం జరిగిందని తెలిపారు. తరచూ పదేపదే నేరాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న సం దర్భంలో ఇతని దుకాణాన్ని జ ప్తు చేయడం కొరకై ఆదిలాబా ద్ ఆర్డిఓ కి సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్స్ లబ్దిదారుల్లో పూర్తిస్థాయి అనర్హులను గుర్తించి అర్హులకు పట్టాలి



**ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి )**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో గత ప్రభుత్వం హాయంలో నిరుపేదలకు కేటాయించబడిన డబుల్ బెడ్ రూమ్స్ లో అనేక అవకతవకలు జరిగి ఫిర్యాదులు సమ్మెలు ధర్నాలు కలెక్టరేట్ ముట్టడిలు చివరికి కోర్టులో సైతం ఫిర్యాదులు చేసిన సంఘటనలు తెలిసినవే అయితే ఇటీవల కోర్టులో ఫిర్యాదుపరంగా విచారణ లబ్ధిదారుల్లో 31 మందిని అనర్హులుగా తొలగిస్తూ ఒక లిస్టును బహిర్గతం చేశారు అయితే మొత్తం 408 ఇండ్లు లక్కీ డ్రా పద్ధతిలో కేటాయించగా అందులో సగానికి సగం పైగా అనర్హులు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి 50 వేల నుండి లక్షలాది రూపాయలు చెల్లించి కొందరు డబుల్ బెడ్ రూమ్ దక్కించుకుంటే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు బడా నాయకులు పైరవీలతో కేటాయించుకున్నట్లు బహిరంగ చర్చలు జరిగాయి ఈ దరిమిలా అధికారులు చేపట్టిన విచారణలో ఇంకా అనర్హులు దాగి ఉన్నారని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు కేవలం కోర్టు పరిధిలో గల వాటిని విచారిస్తే సరిపోదని ఒక్కొక్క లబ్ధిదారుని పూర్తి డాటా ఆధార్ తో సహా రేషన్ కార్డ్ రెసిడెన్సి సొంత ఆస్తుల వివరాల్ని నిష్పక్షపాతంగా విచారిస్తే మరో 200 మంది అనార్హులు బయటపడవచ్చు అని పట్టణవాసులు వ్యాఖ్యానిస్తున్నారు అసలు ఖానాపూర్ పట్టణ నిరుపేద అనర్హులైన వాసులకే ఇండ్లు కేటాయించాల్సింది ఉండగా ఖానాపూర్ మండలం దాటి నియోజకవర్గ వాసులతో సహా పక్కా నిర్మల్ ముధోల్ నియోజకవర్గానికి చెందిన వారికి కూడా ఇల్లు కేటాయించడం బాహాటంగా అవినీతి జరిగిందనడానికి నిదర్శనం అని అర్హులై ఇండ్లను కోల్పోయిన బాధితులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా క్షుణ్ణంగా విచారణ జరిపి ఆధార్ మార్పు జరిగిన వాటిని గుర్తించాలని కోరుతున్నారు

**అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలి**

ఇదిలా ఉండగా గత మూడు సంవత్సరాలుగా అరకోర వసతులతో డబుల్ బెడ్ రూమ్ ల లో నివాసముంటున్న అర్హులైన వారికి పట్టాలి వలసిన బాధ్యత జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై ఎంతైనా ఉంది వెంటనే అర్హులకు ఇంటి నెంబరు విద్యుత్తు మీటర్ కేటాయింపు కాకుండా అక్కుపత్రాలను (ఇంటి పట్టాలను) ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు ఇప్పటివరకు అనర్హులను తొలగించాలన్న నినాదం అర్హులైన వారికి పట్టనివ్వాలని వర్షాల్లో సైతం ధర్నాలకు దిగడం ప్రారంభమైంది

## బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి )**

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణ మంజూరులో ఆలస్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని, విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకులకు వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ రూలర్ సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ మండలం లోని మస్కాపూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు చిలుకూరి శివకృష్ణ కు ఇటీవల జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం – 2025 సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంగా , మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ను ఉట్నూర్ క్యాంప్ ఆఫీస్లో కలవగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శివ కృష్ణను శాలువాతో సత్కరించి అభినందించారు విద్యార్థుల అభివృద్ధికి పాటు పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సి,హెచ్ రవికుమార్, మెస్రం బాదులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ ఈడిని కలిసిన ఆదిలాబాద్ ఎంపీ



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఢిల్లీలో గు రువారం ఎయిర్ పోర్ట్ అథారి టీ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటి వ్ డైరెక్టర్ సుజోయ్ దేని కలి శారు. ఆదిలాబాద్ లో నిర్మించ తలపెట్టిన విమానాశ్రయ పురో గతి గూర్చి చర్చించారు.

## ఉత్తమ అధ్యాపకుని సన్మానం



సారంగాపూర్,సెప్టెంబర్ 25 (ప్రజాజోతి)

మండల కేంద్రంలో గల ప్రభుత్వకళాశాల రాజనీతి శాస్ర అధ్యాపకులు శంకర్ కు కళాశాల అధ్యాపకులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతు కళాశాల కు చేసిన సేవలు విద్యార్థుల ఉన్నత మార్గం లో నడిపినందుకు సేవలను ప్రభుత్వ గుర్తించి అవార్డు ప్రధానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఉద్యోగం సాధించిన బోథ్ యువకుడు

బోథ్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)



బోథ్ మండల కేంద్రానికి చెందిన కరిపే మల్లేష్ కుమారుడు సాయి కమల్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో సత్తా చాటి కలల కొలువు సాధించారు. రాష్ట్రస్థాయిలో 113 వ ర్యాంకు సాధించి ఔరా అనిపించారు. ఈ క్రమంలో ఇటీవల ప్రకటించిన ఫలితాలలో డీఎస్పీగా కొలువు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ముఖ్యంగా సాయి కమల్ నిర్మల్ జిల్లాలోని బైంసా లో మిషన్ భగీరథ ఏ ఈ ఈ గా పనిచేస్తున్నారు. సాయి కమల్ చిన్నప్పటినుంచి ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తూ పదవ తరగతి పలు పరీక్షలలోను ఉత్తమ మార్కులను సాధించి చదువులమ్మ పుత్రుడిగా పేరు తెచ్చుకున్నారు. హైదరాబాదులో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారు. మిషన్ భగీరథ ఏ ఈ ఈ ఉద్యోగం చేస్తూనే తన అనుకున్న కొలువును సాధించి శభాష్ అనిపించుకున్నారు.అంతేకాకుండా అక్కడితోనే ఆగకుండా ఒకవైపు ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ మరోవైపు కలల కొలువు కోసం కష్టపడి సాధించిన లక్ష్యం. ముఖ్యంగా ఉన్నత ఉద్యోగం సాధించి కన్నవారి కలలను నెరవేర్చాలని తపన ఎన్ని అడ్డంకులు ఎదురైనా సాధించిన తీరుకు పలువురు ప్రశంసలు తెలిపారు.

## భక్తుల చెంతకే శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పురవీధుల్లో పల్లకి సేవ

**యజ్ఞచార్యులు నరసింహమూర్తి**



ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)

భక్తుల చెంతకే భగవంతుడు దర్శనమిచ్చే భాగ్యం ప్రతి ఏటా విజయదశమి నవరాత్రుల సందర్భంగా వాడవాడల్లో వీరు వీధుల్లో స్వామివారి ఊరేగింపులు జరగడం పూర్వజన్మల సుకృతమని ఖానాపూర్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థాన యజ్ఞచార్యులు వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి అన్నారు గత నాలుగు రోజులుగా పట్టణంలో ఊరేగుతున్న పల్లకి సేవ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం నుండి తెలంగాణ తల్లి చౌక్ మీదుగా లారీ అడ్డ శాంతినగర్ చౌరస్తా మీదుగా వాతావరణ పరిస్థితుల వల్ల డిఎస్మోట్ మీద తిరిగి దేవస్థానం గురువారం చేరుకుంది పల్లకి సేవ వెంట కీర్తి మనోజ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి రామ్ లక్ష్మణ్ శ్రీరాముల లైట్ కన్నయ్య తదితరులు ఉన్నారు విజయదశమి వరకు ఈ ఊరేగింపు కొనసాగుతుందని ఆలయ కమిటీ తోపాటు యజ్ఞ చార్యులు నరసింహమూర్తి తెలిపారు

## కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)

కొత్త మద్యం దుకాణాలకు ప్ర భుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.నేటి నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్టోబర్ 23వ తే దీన డ్రా పద్ధతిలో మద్యం దు కాణాలు కేటాయింపు జరుగు తుంది. కొత్త దుకాణాలకు 202 5 డిసెంబర్ 1 నుండి 2027 న వంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిని విధించారు.టెండర్ ఫీజు రూ.3 లక్షలుగా నిర్ణయిం చుకున్నారు. ఈ మేరకు జిల్లా లో రిజర్వేషన్ వారిగా దుకాణా లు కెటాయింపు ప్రక్రియ ను పూర్తి చేశారు.

## మద్యం సీసాల ధ్వంసం



బోథ్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

బోథ్ మండలంలోని కౌట బి, ధన్నూర్ బి, మర్లపల్లి గ్రామాలలోని అక్రమ బెల్టు షాప్ లపై బోథ్ పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు గ్రామ పంచాయతీలలో సుమారు రెండు లక్షల విలువగల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శ్రీ సాయి తెలిపారు. అలాగే బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఈ మేరకు పోలీసు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీ సాయి పేర్కొన్నారు. స్వాధీన పరుచుకున్న మధ్యాన్ని గురువారం ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో పోలీసులు జెసిబి సాయంతో మధ్యాన్ని నిర్వీర్యం చేశారు. అనంతరం ఎస్సై శ్రీ సాయి మాట్లాడుతూ అక్రమ బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మ రాదని అమ్మిన వారిపై చట్ట ప్రకారం కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ బెల్ట్ షాపులకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులలో అలసత్వం జరిగితే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలో జరుగుతు న్న అభివృద్ధి పనులలో అలస త్వం వహిస్తే కఠిన చర్యలు తీ సుకుంటామని ఆదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరిం చారు. ఏడాది గడుస్తున్నా జి ల్లాలోని అన్ని పాఠశాలలో మౌ ళిక వసతులు కల్పించేందుకు టాయిలెట్స్, విద్యుత్, బోర్ వెల్స్, తదితర ఉపాధి హామీ పథకం లో మంజూరైన పనుల ను వేగవంతం చేయాలని , ప నులు పెండింగ్ లో ఉంచకుం డా, నాణ్యత ప్రమాణాలు పా టించి పూర్తి చేయాలని మండ లాల విద్యాధికారులను ఆదే శించారు. త్రాగు నీరు, మెజర్, మైనర్ పనులను పెండింగ్ వ ర్క్స్ పై దృష్టి సారించాలని సూ చించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో సమీక్ష స మావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధి త శాఖల అధికారులు పాల్గొ న్నారు.ఈ సమావేశంలో ఏఏ పిసి మౌలిక సదుపాయాల ప నులు, జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం కింద పాఠశా లలో మరుగుదొడ్ల నిర్మాణం, పాఠశాలలలో వర్షపు నీటి ని ల్వ, పై కప్పుల ప్రణాళిక, బోర్ వెల్, రీఛార్జ్ నిర్మాణాలు, క మ్యూనిటీ ఇంకుడు గుంతల ని ర్మాణం, వంటి ప్రధాన అంశాల పై చర్చించారు.సమీక్షలో వి ద్యాశాఖ, డిఆర్ డిఓ, డి డి టి డబ్లు, సిపిఓ, మున్సిపల్ శాఖ, అన్ని డిఈఈలు, ఏఈఈలు, పంచాయతీ రాజ్ ఈఈ, ఏఈ లు తదితర అధికారులతో పా టు సంబంధిత శాఖల ప్రతిని ధులు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రతి పనికి స్పష్టమైన గడువు లు నిర్దేశించి, పనుల నాణ్యత పై దృష్టి సారించాలని సూచిం చారు. ఆయా శాఖల మధ్య స మన్వయంతో పనులు వేగవం తం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రతీ మండలాల్లోని గ్రామాల వారీగా, అమ్మ ఆదర్శ పాఠశా లలు, మౌళిక వసతులు, నిర్మా ణ పనులపై క్షేత్రస్థాయిలో ప్రతీ పనీ తీరును సంబంధిత అధి కారులను అడిగి తెలుసుకొని కొన్ని చోట్ల జాప్యం జరుగుతు న్న తీరు పై ఆగ్రహం వ్యక్తం చే శారు.అనంతరం కమ్యూనిటీ సాఫ్ కిట్స్, ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణం పై సమీక్షించారు. ఇంది రమ్మ ఇండ్లు – మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథక ము తో అనుసంధానము–(90) రోజుల పనిదినాలు కల్పించ డము, ఇందిరమ్మ ఇండ్లు, తె లంగాణ రైజింగ్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ల పై సమీక్షించారు.

ఉద్దేశ్యము : తెలంగాణ ప్రభుత్వము ఇళ్లు లేని గ్రామీణ పేదలకు పక్కా ఇ ళ్ల నిర్మాణము చేయడానికి ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన “ ఇంది రమ్మ ఇండ్లు” పథకము ప్రవేశ పెట్టింది. నిర్దేశము 2 ప్రకార ము, ఆన్యువల్ మాస్టర్ స ర్క్యులర్ 2024–25, ప్యార సం ఖ్య 7.5.5 ప్రకారము పి ఎం ఏవై– జి ఏదేని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఇళ్లు లేని గ్రామీణ పేదలకు ఇండ్లు మంజూరీ చే సిన లబ్దిదారులకు ఎం జి ఎన్ ఆర్ ఈజిఎస్ పథకము కన్వర్జె న్స్ ద్వారా (90) రోజుల నైపు ణ్యము లేని పనిదినాలను ఇళ్ల నిర్మాణానికి మంజూరీ చేయ డానికి అనుమతి ఇవ్వడము జరిగింది.

**మార్గదర్శకాలు**

టిఎస్ ఎచ్ సి ఎల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో “ ఇం దిరమ్మ ఇండ్లు” మంజూరీ చేసి న లబ్దిదారులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం అనుసంధాన ముతో (కన్వర్జెన్స్) (90) రోజు ల నైపుణ్యము లేని పనిదినా లను వివరించారు.

## జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు ఎంపిక

**మొదటి స్థానంలో అదిలాబాద్ జిల్లా**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)



జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు అదిలాబాద్ జిల్లా మొదటి స్థానం లో ఎంపిక కా వడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలి పారు. జిల్లాలో పూర్తి అయిన 98 వేల 697 పనులను కేంద్ర బృందంచే తనిఖీ చేసిన అనం తరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై ఎంతో లాభం జరి గిందని శాస్త్రజ్ఞులు ఖరారు చే స్తూ భావితరాలకు, వ్యవసా య ఆధారిత పనులకు ఎంతో లబ్ది చేకూరుతుందని తెలుపు తూ 2 కోట్ల రూపాయల అవా ర్డు జిల్లాకు కేంద్రం ప్రకటించిం దని తెలిపారు.

## నేడు నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన

**ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో రాత్రికి బస**

ఖానాపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి )



ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నేటి పర్యటన వివరాలను పిఆర్ఓ ప్రకటించారు ఉదయం 10 గంటలకు మొదట నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండలం ఆంద్గూడ (హర్కాపూర్) గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఉట్నూరు మండలం అందోలి గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ

ఉదయం 11గంటల 20 నిమిషాలకు ఉట్నూరు మండలం పులిమడుగు గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల లో ప్రహరీ గోడ వంటశాల నిర్మాణానికి భూమి పూజ చేస్తారని అనంతరం

ఉదయం 12 గంటల ఉట్నూరు మండలం సాలేవాడ కె గ్రామంలో హర హర మహాదేవ్ మందిర ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

ఉదయం 12 గంటల 30 నిమిషాలకు ఉట్నూరు మండలం వడగల్పూర్ (కె )గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

మధ్యాహ్నం 1గంటకు ఉట్నూరు మండలం నాగపూర్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో వంటశాల నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు

మధ్యాహ్నం 1 గంటల 30 నిమిషాలకు ఉట్నూరు మండలం యెంకా గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ

మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని అలాగే

రాత్రి బస ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే చేస్తారని అధికారులు అనధికారులు కార్యకర్తలు గమనించాలని పి ఆర్ ఓ సునీల్ కోరారు

## గ్రామ వీడిసి తీసుకున్న పంచాయతీ డబ్బులు ఇప్పించండి

**ఓ బాదితుని వినతి**

కడెం, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా కడెం మండలం లోని లింగాపూర్ గ్రామ వీడీసీ సభ్యులు తీసుకున్న పంచాయ తీ డిపాజిట్ డబ్బులు ఇప్పిం చాలని ఆ గ్రామానికి చెందిన కొమ్ముల రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆస్తి విషయంలో కోర్టు కేసు పెండింగ్ లో ఉండగా, గ్రామ వీడిసి సభ్యు లు బలవంతంగా పంచాయితీ పెట్టి ఐదు వేల రూపాయలను డిపాజిట్ చేయించారన్నారు. తనకు న్యాయం చేయకపోవడంతో తన ఐదువేల రూపా యలను తిరిగి ఇవ్వాలని వీడి సి అధ్యక్షుని కోరగా అందుకు నిరాకరిస్తూ తనను తీవ్ర మనో వేదనకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వీడీసీ సభ్యులు తన డబ్బులను తిరిగి చె ల్లించాలని, లేనిపక్షంలో ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేస్తా నని తెలిపారు.

## యూరియా కోసం అన్నదాత కు తప్పని కష్టాలు వర్షంలో తడుస్తూ పడిగాపులు



కడెం,సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం రాత్రింబవళ్ళు తంటాలు పడుతునే ఉన్నారు. స్థానిక పి ఎ సి ఎస్ కేంద్రం వద్ద గురువారం యూరియా కోసం రైతులు ఉదయం 6 గంటల నుండి చెప్పు లు క్యూ లైన్ లో పెట్టి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతు లు పడిగాపులు కాస్తున్నారు. యూరియా దొరుకుతుందో, దొరకదో అని రైతులు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. పొలా లు పొట్టకు వచ్చాయని, యూ రియా అందకపోతే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రై తులు యూరియా కోసం గత 3 రోజులుగా పిఎసిఎస్ చుట్టూ తిరుగుతున్నా,యూరియా దొ రకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబా టులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గ తంలో ఎన్నడు లేని విధంగా యూరియా కష్టాలు రావడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శన మని రైతులు మండి పడుతున్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి



నిర్మల్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లాకేంద్రంలో భారతీయ జన సంఘ్ పూర్వ అధ్యక్షులు అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, వ్యక్తిగత, సామాజిక స్థితిగతులు, అభిప్రాయాలు, జీవన విధానాలున్న అందరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని నమ్మిన గొప్ప సామాజిక – సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త. రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు అని నిర్మల్ బీజేపీ నాయకులు కొనియాడారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ అమలు చేస్తున్న పథకాల లక్ష్యాల సాధనకు సీసీలు వివో ఏలు సమిష్టిగా కృషి చేయాలి




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతాల నిరుపేద, పేద మహిళల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర పేదరిక నిర్మూలన సమస్త అమలు చే స్తున్న అన్ని పథకాలను నిరు పేద మహిళ లందరికి చేరిన ప్పుడే సెర్ప్ ఇచ్చిన లక్ష్యం నెరవేర్చిన వారవుతారని డిఆర్డిఏ డిపీఎం శేష రావు అన్నా రు. క్షేత్రస్థాయిలో పని చేసే సీసీ లు వివో ఏలు సమిష్టి కృషితో పనిచేసే భౌతికంగా డబ్బు ప రంగా లక్ష్యసాధన కోసం పని చేయాలని అన్నారు. గురువా రం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవె ల్లి మండల కేంద్రంలోని ఇంద్రా య మండల మహిళా సమా ఖ్య కార్యాలయంలో సీసీ లతో రివ్యూ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇచ్చిన లక్ష్యం ఎప్పటి కప్పుడు పూర్తి చేయా లని అన్నారు. ఇంకా మండ లంచాలా యాక్టివిటీలో వెనుక బడి ఉందని,ముఖ్యంగా జన రల్ సిఐఎఫ్ రిక్వైరీ ఈ గ్రేట్ సి ఐఎఫ్ రిక్వైరీ ఎస్వీ ఈపి సిఐ ఎఫ్ రిక్వైరీ ప్రతి గ్రామ సంఘం లో నాలుగు రకాల సంఘాల ను ప్రతి సిసి ఫార్మషన్ చేయా లని చెప్పారు.టాస్ తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రోగ్రాం మండ లానికి ఇచ్చిన టార్గెట్ ప్రకారం డ్రాప్ అవుట్ చదువు మానేసి న విద్యార్థిని విద్యార్థులను గు ర్తించి వారిని పాఠశాల కళాశా లలో చేర్పించే విధంగా చూడా లని అన్నారు. మండలాలకి ఇ చ్చిన బ్యాంకు లింకేజీ ఫిజిక ల్ గా ఫైనాన్షియల్ గా లక్ష్యం పె ట్టు కొని సంఘాలకు రుణాలు అందించాలని అన్నారు. ఫామ్ నాన్ ఫామ్ ఆక్టివిటీలో మదర్ యూనిట్ బ్యాక్ యాడ్ పౌల్ట్రీ స్ గ్రౌండ్ అయ్యేవిధంగా చూ డా లని సిసి లన్ని కోరారు. బాంబు ప్లాంట్ పూర్తిగ నాటా రా లేదా అని తెలుసుకున్నా రు. త్వరలోనే క్లస్టర్ మీటింగ్ పెట్టబోతున్నారని, ఇంకా మం డలంలో సర్ఫ్ అమలు చేస్తున్న పథకాలను పేదలు నిరుపేదల అన్ని విధంగా చూడాలని కోరా రు. సంఘంలో ఉన్న ప్రతి మ హిళలకు పి ఎం జె జె బి వై. పి ఎం ఎస్ బి వై వ్యక్తిగత ఇన్సూరెన్స్ పథకాలలో చేర్పించాలని అన్నారు. వచ్చేవారం తిరిగి పై ఏజెంట్ అంశాల పైన సమావే శం ఏర్పాటు చేయడం జరుగు తుందని. తిరిగి వరగతి పై రి వ్యూ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ రివ్యూ సమావే శంలో ఎస్ వి ఈ పి ఉట్నూర్ బ్లాక్ ఏపీఎం మాధవ్ ఎమ్మెస్ ఏపీఎం మంజుల సీసీలు శ్రీరా మ్ జ్యోతి రామ మోతిరామ్ యాదవ్ బాలాజీ విట్టల్ రావు అకౌంటెంట్ మల్లేష్ తదిత రులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తాం

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖష్బూ గుప్తా**



ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 25,( ప్రజా జ్యోతి)

వివిధ వ్యాపారాలలో మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తామని ఉ ట్నూర్ సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖ ష్బూ గుప్తా అన్నారు. గురువా రం ఐ.టి.డి.ఎ. పరిధిలోని మా లేబోరిగాం గ్రామంలో స్వయం సహాయక సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన విస్తరాకుల తయారీ కేంద్రాన్ని జె.డి.ఎం. నాగభూషణం తో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రభుత్వం అనే క కార్యక్రమాలు అమలు పరు స్తూ ప్రోత్సహించడం జరుగు తుందని తెలిపారు. మహిళ సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి ది శగా ప్రభుత్వం కృషి చేస్తుంద ని, ఈ క్రమంలో ఉట్నూర్ సమ గ్ర గిరిజనాభివృద్ధి సంస్థ నిధు లతో ఆదిలాబాద్ రూరల్ మం డలం మాలే బోరిగం గ్రామంలో జై జంగుబాయి విస్తరాకుల యూనిట్ ను ప్రారంభించేందు కు స్వయం సహాయక సంఘా ల మహిళలను ప్రోత్సహించ డం జరిగిందని తెలిపారు. నా ణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారాన్ని మరింత అభివృ ద్ధి చేసుకోవాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి శ్యామల, సం బంధిత అధికారులు, స్వయం సహాయక సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీఆర్ డిపోలు కేవలంబియ్యం (ఉచితరేషన్) సరఫరా కే పరి మితం కావొద్దు

**డీఆర్ డిపోలను బలోపేతం చేయాలి**

**బియ్యం తో పాటు ఇతర ని త్యావసర వస్తువులు సైతం అందుబాటులో ఉంచాలి**

**పూర్వ వైభవం తీసుకొని రావాలి**

**జీసీసీ డివిజనల్ మేనేజర్ గు డిమళ్ల సందీప్ కుమార్**


ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)



జీసీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న డీఆర్ డిపోలు కేవలంబియ్యం (ఉచిత రేషన్) సరఫరా కే పరి మితం కావొద్దు అని, వాటిని బలోపేతం చేసి, బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తు వులు సైతం అందుబాటులో ఉంచాలని, వాటికీ తిరిగి పూ ర్వ వైభవం తీసుకొని రావాలి గిరిజన సహకార సంస్థ (జీసీ సీ) ఉట్నూర్ డివిజన్ ఇంచార్జి డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ స్పష్టం చేశారు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖ ష్బూ గుప్తా ఆదేశాలతో ఇచ్చో డ, ఆదిలాబాద్ సొసైటీ ల మే నేజర్లు, అకౌంటెంట్ లు, గోడౌన్ క్లర్క్ లు, జూనియర్ అసిస్టెం ట్, సేల్స్ మెన్ లతో గురువా రం ఆదిలాబాద్ జీసీసీ సొసైటీ కార్యాలయం లో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కా ర్యక్రమం లో మేనేజర్ గులాబ్ సింగ్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సేల్స్ మెన్, డివిజనల్ ఆఫీస్ సిబ్బం ది లింబారావు, సత్యం తదిత రులు పాల్గొన్నారు.

## సూర్య నగర్ దుర్గా మండలి లో కుష్మాండా అవతారంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు





మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మంచిర్యాల పట్టణం లో సూర్యనగర్ లోని శ్రీ సూర్యానగర్ దుర్గమండలి లో జరుపుతున్న నవరాత్రి ఉత్సవాలలో నాలుగవ రోజైన గురువారం అమ్మవారిని " కుష్మాండా అవతారం" గా ప్రత్యేక పూజలను నిర్వహించారు . ఇవాళ కుష్మాండా అవతారం కాబట్టి గుమ్మడికాయన భక్తులు అమ్మవారి ముందు పెట్టి పూజలో పాల్గొన్నారు. శ్రీ సూర్యానగర్ దుర్గమండలికి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకి 9 రోజులకి కావలసిన తొమ్మిది చీరలు శ్రీ వెంకటేశ్వరా షాపింగ్ మాల్ మంచిరియాల అధినేత నల్ల రవిగారు ప్రదానం చేసారు, మండపానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు . శ్రీ సూర్యానగర్ దుర్గమండలి సభ్యులు ఆయనకు చిరు సత్కారం చేశారు.అలాగే నేడు సూర్య నగర్ దుర్గా మండలి వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు . అలాగే శ్రీ సూర్య నగర్ దుర్గా మండలికి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను శ్రీమతి శ్రీ నరేడ్ల ఓదెలు దంపతులు సమర్పించారు . వారికి అమ్మవారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆశీర్వాదాలు అందుకున్నారు . వారు సమర్పించిన విగ్రహమూర్తులకు అభిషేక కార్యక్రమాన్ని కూడా చాలా వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాల్లో శ్రీ సూర్యానగర్ దుర్గమండలి సభ్యులు పాల్గొన్నారు .

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):

జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి

**కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభునాయర్**




కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆది కర్మయోగి పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభునాయర్ అన్నారు న్యూఢిల్లీలోని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యాలయంలో నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో రహదారులు, పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, అంగన్వాడి కేంద్రాలలో వసతులు, ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాల కొరకు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. గిరిజన గ్రామాలలో ఆది సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

కొమరం భీమ్ ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి హాజరయ్యారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆది కర్మయోగి పథకం అమలులో భాగంగా కొమరం భీమ్ జిల్లాలోని 12 మండలాలలో గల 102 గిరిజన గ్రామాలలో బ్లాక్ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, విద్యాశాఖ అధికారులతో గ్రామస్థాయిలో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్య, వైద్యం, గిరిజన సంక్షేమం, త్రాగునీ, విద్యుత్, వ్యవసాయ రంగాల అభివృద్ధి, రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి గిరిజన గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధిలో భాగంగా 2030 సంవత్సరం వరకు కార్యాచరణ రూపొందిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వైద్య శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటా యిం పు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధ తిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కు లస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటా యించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా ఆబ్కా రీ– మధ్య నిషేధ, జిల్లా షెడ్యూ ల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వె నుకబడిన తరగతుల అభివృ ద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శా ఖల అధికారులతో కలిసి మ ద్యం షాపుల రిజర్వేషన్ సం బంధిత డ్రా కార్యక్రమానికి హా జరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ జిల్లాలోని 40 ఏ4 మ ద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎస్. సి లకు 1, 4, 18, 21, 28. నంబ ర్లు గల దుకాణాలు, గౌడ కుల స్తులకు 25 నంబర్లు గల దుకా ణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జ రిగిందని తెలిపారు. ఏజెన్సీ ఏ రియా లో గిరిజనులకు 9 షా పులను కేటా యించినట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో సం బంధిత అధికారులు తదితరు లు పాల్గొన్నారు

## జల్ సంచయ్ - జన భాగిధారి జాతీయ ర్యాంకుల్లో నిర్మల్ జిల్లా ఘన విజయం

**జిల్లాకు రెండో ర్యాంక్, కోటి రూపాయల నగదు బహుమతి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా దేశవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక గుర్తింపు సాధించింది. నీటి సంరక్షణ, ప్రజల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణలో విశిష్ట కృషి చేసి, జల్ సంచయ్ %–% జన భాగిధారి కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వర్గం%–%2 లో రెండవ ర్యాంక్ సాధించింది. ఈ ప్రతిష్టాత్మక విజయంతో పాటు జిల్లాకు ఒక కోటి రూపాయల నగదు బహుమతి లభించడం గర్వకారణంగా నిలిచింది. జల సంరక్షణలో భాగంగా చెరువులు, వాగులు, వానజల హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, చెక్‌డ్యాంలు నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టడం, భూగర్భజలాలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడం నిర్మల్ జిల్లాకు ఈ జాతీయ గుర్తింపుని తెచ్చిపెట్టింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక సంస్థల సమన్వయం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని కేంద్ర పరిశీలక బృందం నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇది నిర్మల్ జిల్లా ప్రజల కృషి, నిబద్ధతకు నిదర్శనం. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందరూ కలసి నీటి సంరక్షణలో చేసిన కృషి ఫలితమే ఈ జాతీయ ర్యాంక్. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి రంగాల్లో జాతీయస్థాయిలో అగ్రస్థానం సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలకు ప్రజల భాగస్వామ్యం జతకలిసినప్పుడు ఎలా ఫలితాలు వస్తాయో నిర్మల్ జిల్లా మరోసారి నిరూపించింది. ఈ జాతీయ పురస్కారం జిల్లాకు గౌరవాన్ని మాత్రమే కాక, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రేరణనిచ్చేలా నిలుస్తుందని తెలిపారు.

## జైనత్ నూతన సీఐగా జి శ్రావణ్ కుమార్

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యత ల స్వీకరణ**

**బదిలీపై వెళ్తున్న పాత సీఐ డీ. సాయినాథ్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)




జైనథ్ సర్కిల్ కార్యాలయానికి నూతన సీఐ గా హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ విభాగం నుం డి జి శ్రావణ్ కుమార్ గురు వా రం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ ని జిల్లా పోలీసు ముఖ్య కా ర్యాలయం లో పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీక రించారు. జైనథ్ సర్కిల్ పూర్తి గా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అసాంఘిక కార్యక లాపాలకు ఎలాంటి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సూచించా రు. ఇదివరకే జైనథ్ సీఐగా ప నిచేసిన డి సాయినాథ్ సిసిఎ స్ నిజామాబాద్ కు బదిలీ పై వెళ్ళనున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మార్క్ అవుట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 25 , ( ప్రజాజ్యోతి ).




జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతి పొందిన ప్రతి ఇంటికి సంబంధించిన మార్క్ అవుట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు దశల వారీగా నిరంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మార్క్ అవుట్, బేస్‌మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మాన్‌పవర్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్క్ అవుట్ పూర్తయ్యి ఇంకా పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే నిర్మాణం మొదలయ్యేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులను గుర్తించి మహిళా సంఘాల ద్వారా రుణాలు కల్పించేలా చూడాలని, ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సర్వేను ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

# గని ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్లకు గ్రేడ్ 3 క్లర్కులుగా నియామకంపై కుదిరిన ఒప్పందం

**వాసిరెడ్డి సీతారామయ్య ,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు**

మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

గని ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్లకు గ్రేడ్ 3 క్లర్కులుగా నియామకం పై ఒప్పందం కుదిరిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు సింగరేణిలో గని ప్రమాదాల్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 2009 ఒప్పందం ప్రకారం ఆనాడు గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియుసి ఒప్పందం మేరకు సంస్థలో ఉన్న టెక్నికల్ అర్హత కలిగిన డిపెండెంట్ లకు మాత్రమే సూటబుల్ ఎంప్లాయిమెంట్ అనగా సూపర్వైజర్స్ గా టెక్నీషియన్స్ గా అవకాశం కల్పించబడిందన్నారు . కానీ నాన్ టెక్నికల్ డిగ్రీ కలిగి ఏదేని ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి డిపెండెంట్ లకు అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారని, ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రమాదాలు జరిగి చాలామంది ఉద్యోగులు చనిపోయారని, వారి పిల్లలకు సూటబుల్ ఉద్యోగాన్ని యాజమాన్యం కల్పించలేదని , అందువల్ల గుర్తింపు సంఘం గా ఎన్నికైన తర్వాత ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని



స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్ ని చేర్చి యాజమాన్యంతో అగ్రిమెంట్ చేయించడం జరిగిందన్నారు . ఇది చట్టబద్ధంగా ఉండాలని పారిశ్రామిక వివాదాల చట్టం 12 (3) ప్రకారం ట్రైపార్టైంట్ అగ్రిమెంటు నేడు ( గురువారం 25- న ) హైదరాబాదులో డిప్యూటీ సిఎల్సి సమక్షంలో యాజమాన్యం , గుర్తింపు సంఘం నాయకుల మధ్యన అధికారిక వ్రాతపూర్వక ఒప్పందం జరిగిందన్నారు. అలాగే ఏదైనా ఉద్యోగి ఈ మధ్యకాలంలో గని ప్రమాదానికి గురి అయి చనిపోయిన వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారందరూ కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ ఎంప్లాయ్మెంట్ నాన్ టెక్నికల్ వారందరికీ గ్రేడ్ 3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగము కల్పించబడుతుందన్నారు . అందువల్ల అర్హులు ఎవరైనా ఉన్నాచో సర్క్యులర్ ప్రకారము దరఖాస్తు చేసుకోవాలని, సింగరేణి ఉద్యోగుల దృష్టిలో ఉన్న ప్రతి డిమాండ్ ను ఇప్పటికే స్ట్రక్చరల్ కమిటీలలో పెట్టి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి అన్ని డిమాండ్లను పరిష్కరించుటకు గుర్తింపు సంఘం కృషి చేస్తుందన్నారు . ఇప్పటికే కొన్ని ఒప్పందాలను అమలు చేస్తూ సర్క్యులర్లను యాజమాన్యం జారీ చేసిందని, ఇంకా కొన్ని సర్క్యులర్లు రావాల్సి ఉన్నాయని, కొన్ని డిమాండ్లకు కమిటీలు వేసి కమిటీ రిపోర్ట్ ప్రకారం అమలు చేయుటకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు దీనిని గని కార్మికులు దృష్టిలో ఉంచుకొని గుర్తింపు సంఘంపై విశ్వాసముంచాలని కోరారు .ఈ కార్యక్రమం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి నుంచి పాల్గొన్న నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, మిరియాల రంగయ్య, అడిషనల్ జనరల్ సెక్రటరీ, డిప్యూటి సెక్రటరీలు కె.వీరభద్రయ్య, వై.వి రావు, మద్ది ఎల్ల గౌడ్, ముస్క సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయి ఉష్ణ పోటీలకు మంచిర్యాల విద్యార్థి చందన ఎంపిక

మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



రాష్ట్రస్థాయి ఉష్ణ పోటీలకు మంచిర్యాల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి చందన ఎంపికయ్యారని పిడి ఎన్ చందనసుదీప్ గురువారం తెలిపారు. మంగళవారం సాధన స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్జిఎఫ్ యు-19 బోయ్స్ అండ్ గర్ల్స్ క్రీడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు జరిగాయన్నారు . తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల రాజీవ్ నగర్ పాఠశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ సీఈసీ చదువుతున్న విద్యార్థి చందన ప్రతిభ చూపారు.ఈ నెల 26 నుంచి 28 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనబోతున్నదని పిడి ఎన్ చందనసుదీప్ తెలిపారు .రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చందనకు పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల తో పాటు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు .

## ప్రభుత్వం నిర్దేశించిన కూలీలకు పని, వేతనం కలిపించాలని.

**... డిఆర్ డిఓ ఎస్. కిషన్**



లక్షెట్టిపేట సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కూలీలకు పనులు కలిపించాలని, వేతనాల చెల్లింపులో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేదిలేదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్. కిషన్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మండలం లోని 18 గ్రామ 2024-2025ఆర్థిక సంవత్సరం రూ. 3.75 కోట్ల తో చేపట్టిన ఉపాధిహామీ పనులకు గాను ఈనెల 17 నుంచి 23 వరకు సోషల్ ఆడిట్ టీమ్ గ్రామాల్లో తనికీలు నిర్వహించారు. కొన్ని ప్రాసీజర్స్ లోపం వల్ల రూ. 4వేలు పెనాల్టీలు,రూ. 1839 రికవరీ మొత్తం రూ. 5839 రికవరీ కి ఆదేశించారు. ఈకార్యక్రమం లో ఎంపీడీఓ సరోజ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్, సోషల్ ఎస్ టీ ఎం వేణు, ఏపీఓ వేణుగోపాల్, ఎస్ ఆర్పీ సాయిలు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

**.... డిఆర్ డిఓ కిషన్**

లక్షెట్టిపేట సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)



పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అది మన అందరి బాధ్యత అని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎస్. కిషన్ పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ సరోజ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది తో కలిసి శ్రమదానం నిర్వహించారు. ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించారు. వారంలో రెండు గంటలు ప్రభుత్వ సిబ్బంది శ్రమాధానం నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్, సోషల్ ఆడిట్ ఎస్టిఎం వేణు, ఏపిఓ వేణుగోపాల్, ఏపీఎం భూమక్క, ఈసీలు స్వామి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కరమైన జీవన శైలిని పెంపొందించుకోవాలి. ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) :

ఆరోగ్య కరమైన జీవన శైలిని పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అన్నారు. పోషణ మాసం లో భాగంగా మున్సిపాలిటీ లోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం ఆరోగ్యకరమైన జీవన శైలి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శారీరక వ్యాయామం, సరైన నిద్ర, ఒత్తిడి తగ్గించే పద్ధతులు గురించి తగు ఉదాహరణలతో వివరించారు. ఊబకాయం నివారణకు జీవన శైలి మార్పులు ఎందుకు ముఖ్యమో అవగాహన కల్పించారు. అధిక చక్కెర, కొవ్వు, ఫాస్ట్ ఫుడ్ వల్ల కలిగే కలిగే నష్టాలను తెలియజేస్తూ స్థానికంగా లభ్యమయ్యే పండ్లు, కూరగాయలు, మిల్లెట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను వివరించారు. పిల్లలు, మహిళలు, పెద్దలకు సాధారణ వ్యాయామాలు, ఆటలు చూపించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక చలనం అవసరమని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ స్థాయిలో ఒబేసిటీ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు (ఇంట్లో ఆరోగ్యకరమైన వంట, స్క్రీన్ టైం తగ్గించడం, తల్లిదండ్రుల ఆదర్శం చూపడం)సూచించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ విజయ, అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, అంగన్వాడీ టీచర్స్ శాంత, కృష్ణవేణి, జ్యోతి, కిషోర బాలికలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కలవేన శంకర్

మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



చండీగఢ్ లో జరుగుతున్న సిపిఐ 25 వ జాతీయ జాతీయ మహాసభలోగురువారం సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కలవేన శంకర్ ఎంపిక అయ్యారు . కలవేన శంకర్ మంచిర్యాల జిల్లా కు చెందిన సీనియర్ సిపిఐ నాయకుడు , కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర కార్యశ వర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు . కలవేన శంకర్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా 3 వ సారి ఎన్నికైనందుకు మంచిర్యాల జిల్లా సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు . అలాగే ఎఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కూడా అభినందలు తెలిపి కార్మిక,కర్షక హక్కుల హక్కుల కోసం ప్రభుత్వాలపై శంకర్ ఎన్నో పోరాటాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కోల్‌కతాలో కోల్ ఇండియా జేబీసీసీఐ-XI స్టాండర్డ్ జేషన్ కమిటీ ఆరవ సమావేశం

మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ



కోల్ఇండియా జేబీసీసీఐ-11 స్టాండర్డ్ జేషన్ కమిటీ ఆరవ సమావేశం కోల్‌కతాలోని ఒక హెూటల్‌లో గురువారం ఆలస్యంగా సాయంత్రం ప్రారంభమైంది. కోల్ ఇండియా (సిఐఎల్ ) యాజమాన్యం నేడు (సెప్టెంబర్ 25 న) మధ్యాహ్నం 3:30 గంటలకు సమావేశం ఏర్పాటు చేయవలసి ఉంది, కానీ స్టాండర్డైజేషన్ కమిటీలోని కొంతమంది సభ్యులు ఆలస్యంగా రావడంతో ప్రారంభ సమావేశం ఆలస్యం అయింది. సమావేశం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైంది. ఈ సమావేశంలో మొదట కాంట్రాక్ట్ కార్మికుల బోనస్ గురించి చర్చిస్తారు. దీని తరువాత, రెగ్యులర్ బొగ్గు కార్మికులకు పిఎల్ఆర్ ను యాజమాన్యం సమర్పించి చర్చిస్తుంది. 2024 లో 93 వేల 750 (పిఎల్ఆర్) బోనస్ చెల్లించబడింది. 2025 కి బోనస్ మొత్తం ఎంత ఉంటుందో విరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వివిధ మొత్తాల కోసం యూనియన్లు వివిధ డిమాండ్లను లేవనెత్తాయి. నేటి సమావేశం చాలా సేపు కొనసాగే అవకాశం ఉంది. ఏఐటీయూసీ, సీఐటీయూ,ఎచ్ఎంఎస్ ,బిఎంఎస్ యూనియన్ లో పాటు కోల్ కత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఐఎన్టియూసి అనుబంధ సంఘం నేషనల్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు. ఈ సమావేశానికి స్టాండర్డైజేషన్ కమిటీ చైర్మన్ ఉదయ్ ఎ. కాయోల్ అధ్యక్షత వహిస్తున్నారు.

## దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతి పురస్కరించుకుని రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో ఆయన చిత్రమాటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ల పోషం, పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ లు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవ దర్శనం తాత్విక సిద్ధాంతం ఆధారంగా అంత్యోదయ విధానం కింద నిరుపేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదని అన్నారు. దీన్ దయాళ్ కౌశల్ యోజన ద్వారా స్కిల్ డెవలప్మెంట్ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని, దేశానికి ఆయన చేసిన అద్భుత సేవలను స్మరించుకుంటూ అంత్యోదయ సిద్ధాంతం ఏకాత్మ మానవతా మార్గాన్ని అనుసరించాలనే సంకల్పం వ్యక్తం అయిందన్నారు.ఉత్తరప్రదేశ్ లోని బెగుసరాయి రైల్వే స్టేషన్ కు ఆయన పేరు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా వారి సేవలను, త్యాగాలను స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ దన్సింగ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ళ పోశం, సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు చంద్రమౌళి, బూర్ల కేదారి, అరిగేల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజా బావు కోబ్రాగడే జయంతి



వాంకిడి,సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి )

నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన,భారత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, ఆర్పిఐ పార్టీ జాతీయ అధ్యక్షులు రాజ భావు కోబ్రగడే 100వ జయంతి నీ వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. 1958 నుండి 19 84 వరకు వివిధ సమయాల్లో నాలుగుసార్లు రాజ్యసభ సభ్యులుగాను అదేవిధంగా 1969 నుండి 1972 వరకు భారత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్గా పనిచేసినట్టు బహుమతి జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రతికి ఉన్నంతకాలం న్యాయవాదిగా ఉన్న రాజబాబు కోబ్రాగడే ని దత్తపుత్రుడుగా భావించి తను స్థాపించిన ఆర్పిఐ రాజకీయ పార్టీకి అధ్యక్షులుగా నియమించి పార్టీ పగ్గాలను అప్పజెప్పాలని ఆయన తెలిపారు. ఒక దశలో భారతదేశం గర్వించే విధంగా ఆర్పిఐ పార్టీని ఒక స్థాయిలో తీసుకొచ్చి బహుజనులకు రాజ్యాధికారం కావాలని గల మెత్తిన ప్రజా న్యాయవాదిగా గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే,చునార్కర్ భీమరావు, ఉప్రే పీతంబర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులు సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి

కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి



విద్యా శాఖలో మండల స్థాయి అధికారులు పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి తెలిపారు. కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన విద్యా విభగం సమగ్ర సమీక్ష వర్క్ షాప్ లో మండల విద్యాధికారులు, గిరిజన అభివృద్ధి అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్, సిబ్బందికి శిక్షణ అందించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాల వారీగా మౌలిక వసతులపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సిద్ధం చేసి మండల విద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ద్వారా ధ్రువీకరించి, సి ఆర్ పి లు సేకరించిన క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎక్సెల్ ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు. విద్యార్థుల ప్రొఫైల్, పూర్తి స్థితి, ఉపాధ్యాయుల ప్రొఫైల్, యు డైస్ లో ప్రధానోపాధ్యాయుల వివరాలు, పర్యవేక్షణ, తక్షణ సవరణలు, విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ స్థితి, ఆధార్ లేని విద్యార్థుల వివరాల ద్వారా ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం, ఎం.బి.యు., ఆధార్ ధృవీకృత విద్యార్థులకు అపార్ సంఖ్యల సృష్టి, పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల రిలీస్ రిక్వెస్టుల క్లియరెన్స్, డ్రాప్‌బాక్స్‌లో అప్‌లోడ్ చేయబడిన విద్యార్థుల నివేదికల సమీక్ష, పాఠశాల ఫెసిలిటీ %ఉ% మెయింటెనెన్స్ గ్రాంట్ల ఖాతా వివరాల ధృవీకరణ, డిజిటల్ పరికరాల ప్రస్తుత స్థితి పర్యవేక్షణ ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. పాఠశాల సమాచారం పారదర్శకంగా, సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఆబిద్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నార్షు

# డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి యాజమాన్యం మధ్య ఒప్పందం



**గని ప్రమాద ఘటనల్లో కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన వారసులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులు**

మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ విషయంపై గురువారం (25 వ తేదీ) హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్ గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. వీరితో పాటు ఇతర డిగ్రీలు కలిగిన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టుల్లో నియామకం కల్పించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన విజ్ఞప్తి పై జూన్ 27 వ న జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి 51 వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించడం జరిగింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు 2025 సెప్టెంబర్ 5 న సింగరేణి ప్రధాన కార్యాలయం లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం తో గురువారం తాజాగా ఒప్పందం జరిగింది. ఈ ఒప్పంద కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్ , సింగరేణి తరఫున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జిఎం(యూజి మైన్స్) వై.రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకటరామ రెడ్డి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎం.రంగయ్య, కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి.రావు లు పాల్గొన్నారు .

**ఒప్పంద విశేషాలు : -**

గని ప్రమాదం లో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే ఏదైనా ఇతర డిగ్రీ అర్హత ఉన్న వారు గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హులు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుంది. పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టులో నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులకు జనరల్ అసిస్టెంట్ (కేటగిరీ-1) గా ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

# అంగన్వాడీ టీచర్ కులవివక్ష కేసు మలుపులు తిరుగుతోందా!

**ఆ నాయకుడు ఇరుక్కుంటాడు అని పన్నగాలు తప్పించుకోవడానికి జరుగుతున్నాయా**
**కాంప్రమైజ్ అయితే ముసుగులో గుద్దులాటాలెందుకు... పోరాటానికి కనీసం కృతజ్ఞత లేదా**
**ఇప్పటికీ అవమానం పొందుతున్న మాదిగ జాతి పొన్నాల నారాయణ**
**కులవివక్షకు గురైన అంగన్వాడీ టీచర్ లక్ష్మీ కేసు ఏమైంది**
**దుండగులరౌడీ యిజంతో...ఇల్లుని కోల్పోయిన బాధితులను పరామర్శిస్తా?**
**వారికి న్యాయం జరిగేలా పోరాటం చేస్తా:ఎస్పై తో మాట్లాడిన**




ఆసిఫాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):

ఈనెల సెప్టెంబర్ 11 తారీఖు నాడు వాంకిడి మండలం చిన్నబెండరాలో అంగన్వాడీ టీచర్ మాదిగ జాతిలో పుట్టినందుకు అవమానమునకు గురైన విషయం విదితమే.ఆ విషయంలో ఎమ్మార్పీఎస్ వెంటనే స్పందించి అన్ని పత్రికల సాక్షిగా ఖండించడం జరిగింది. దీనిని గమనించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ చూసి నిర్ధారించి ఇది నిజమని తప్పుగా ఖండించినారను వాంకిడి మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి రాష్ట్ర సీనియర్ నాయకుడు పొన్నాల నారాయణ అన్నారు.అయితే అంగన్వాడీ టీచర్ కులవివక్ష గురైందని,అణచివేతకు లోనయ్యిందని రుజువైతే ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు ఎందుకు ఇంతవరకు బుక్ కావడంతో లేదనడంలో తీవ్రస్థాయిలో అనుమానాలకు తావిస్తోందని విచారణ వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియా తో మాట్లాడుతూ..ఆ తర్వాత ప్రభుత్వ అధికారులు కొంతమంది విజిట్ చేసి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. నాకున్న సమాచారం మేరకు 13 తారీకు నుండి 15 తారీకు మధ్యలో కొంతమంది రాజకీయ నాయకులు స్థానిక సర్పంచ్ మధ్యవర్తిత్వం చేసి కాంప్రమైజ్ చేసినట్టు సమాచారం తెలిసిందన్నారు. ఏది ఏమైనా ఇలాంటి విషయాలకు కుల దూషణ అవమానాలకు అక్కడక్కడ నా జాతి ఉద్యోగులు నా జాతి బిడ్డలు అవమానానికి గురి అవుతున్నారన్నారు. ఈ విషయాన్ని వాంకిడి ఎమ్మార్వో మరియు సిఐ దృష్టి పెట్టి దళిత నాయకులందరినీ పిలిపించి ఆ గ్రామ ప్రజలందరినీ సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన సదస్సు సహపంక్తి భోజనం కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన ప్రధానమైన డిమాండ్ అయితే.. ఇది కాకుండా ఈ దుర్ఘటనను ప్రోత్సహించిన కొంత స్వార్థపూరితమైన రాజకీయ నాయకులు వారిని గుర్తించి వారిపైన అట్రాసిటీ కేసు బుక్ చేయాలి. వారికి సంబంధించిన రాజకీయ పార్టీలు వారి పైన క్రమశిక్షణ చర్య తీసుకోవాలి అని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు.కులవివక్షకు అణచివేతకు గురైన అంగన్వాడీ టీచర్ ఇగురపు లక్ష్మీకి న్యాయం చేయాలని కోరారు. అంగన్వాడీ పై కులవివక్ష చూపిన ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుని పెట్టాలని కండించారు.లేనిపక్షంలో దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ విషయంలో కొంతమంది రాజకీయ నాయకులు సైతం ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నుంచి తప్పించుకోవడానికి కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.మరిన్ని వివరాలు మరో సంచికలో!.జ

# మంచిర్యాల జిల్లాలో ప్రతి రోజు దంచి కొడుతున్న వర్షం





**వర్షం లోనే దుర్గామాత శరన్నవరాత్రులు,బతుకమ్మ వేడుకలు**

**అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్న జిల్లా కలెక్టర్**

మంచిర్యాల ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

మంచిర్యాల జిల్లాలో ఒక రెండు మూడు రోజులుగా వర్షం మళ్లీ దంచి కొడుతోంది. దసరా పండుగ సందర్భంగా ఒకవైపు బతుకమ్మ వేడుకలు ,మరో వైపు దుర్గామాత శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. వర్షం పడుతున్నా కూడా వర్షంలోనే తడుస్తూ మహిళలు మహా బతుకమ్మ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం . రెండు రోజుల క్రితం శ్రీరాంపూర్ ప్రజా స్టేడియంలో జరిగిన మహా బతుకమ్మ వేడుకల్లో జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్న రోజు కూడా వర్షం దంచి కొట్టింది. అలాగే బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా బతుకమ్మ సంబరాల్లో కూడా మహిళలు అధిక సంఖ్యలో వర్షంలోనే తడుస్తూ పాల్గని ఉత్సాహంగా , సంబరంగా జరుపుకున్నారు. అదేవిధంగా పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న దూర మాత అమ్మ వారి పూజల్లో, అన్న ప్రసాద అన్న వితరణ కార్యక్రమాల్లో కూడా భక్తులు, స్థానిక ప్రజలు వర్షంలో తడుస్తూనే పాల్గొంటున్నారు. వాతావరణ శాఖ ఈనెల 30 వరకు వర్షాలు కురుస్తాయని ప్రకటించడంతో సద్దుల బతుకమ్మ రోజైనా వర్షం కురావకు దేవుడా అని వానదేవున్ని వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆయా ప్రాంతాల పర్యటిస్తూ , అధికారులకు తగిన సూచనలు చేస్తూ పర్యటిస్తున్నారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలిస్తున్నారు. ఇదిలా ఉండగా, గురువారం కురిసిన వర్షపాతం ప్రకారం, జిల్లాలోని 18 మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాల ప్రకారం...జన్నారం మండలం లో 12.6 మి. మి. లు, అదేవిధంగా దండేపల్లి మండలం లో 8.4 లక్షల పేట మండలం లో 15, హాజీపూర్ మండలం లో 29.8, కాసి పేటలో 15.8, తాండూర్ లో 25.2 భీమినిలో 27.6 వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా కన్నెపల్లిలో 39.6 వేమనపల్లిలో 58.2, కోటపల్లి లో 50.4 అధిక వర్షపాతం నమోదయింది. ఇక నిన్నెలాలో 28.6 బెల్లంపల్లిలో 23.4, మందమర్రి లో 14, మంచిర్యాలలో 22.4 నస్పూర్ లో 22, జైపూర్ లో 30.6 భీమారంలో 34.4, చెన్నూరు మండలంలో 27.4 వర్షపాతం నమోదు కాగా ఓవరాల్ గా జిల్లా మొత్తంలో 26.9 వర్షపాతం నమోదైనట్లు సంబంధిత అధికారులు వివరాలు తెలిపారు.

## ప్రధాన నరేంద్ర మోదీ నూతన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక లబ్ధి

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**




చెన్నూర్ ,25,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )

ప్రధాన నరేంద్ర మోదీ నూతన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక లబ్ధి కలిగిందని బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల తీసువచ్చిన 2.0 జీఎస్టీ సంస్కరణల అమలు తీరు పై బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి చెన్నూర్ పట్టణం గాంధీ చౌక్ లో పలు కిరాణా, మెడికల్, చెప్పుల షాపులకు వెళ్ళి నూతన జీఎస్టీ ధరలు అమలుపై దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రస్తుత జీఎస్టీ తగ్గింపు ధరలను ప్రజలకు అందించాలని రఘునాథ్ దుకాణ నిర్వాహకులకు సూచించారు . అనంతరం పట్టణంలో మార్వాడీ భవన్ చెన్నూర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లికి ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా కార్యకర్తల కృషి వల్లే నాకు బీజేపీ రాష్ట్ర పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి అందించిందని , ప్రజలందరూ బీజేపీ పార్టీకి అధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ గెలుపునకు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో గెలిచేది బీజేపీ పార్టీయే అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం నిధుల వల్లనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, కార్యకర్తలు అందరూ ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, రాపర్తి వెంకటేశ్వర్లు, బత్తుల సమ్మయ్య, లక్ష్మి నారాయణ రెడ్డి, ముఖేష్ గౌడ్, కమలాకర్ రావు, పట్టణ అధ్యక్షులు తుమ్మశ్రీ పాల్, పట్టణ నాయకులు గర్రెపెల్లి వెంకట నరసయ్య, కమ్మల శ్రీనివాస్, కేవీఎం శ్రీనివాస్, కొండపాక చారి, హేతం శివకృష్ణ, కాశెట్టి నాగేశ్వరరావు, మంత్రి రామయ్య , పెద్దల పున్నమి చంద్ , బుర్ర రాజశేఖర్ గౌడ్, శంకర్, కొండపాక చారి, శంకర్ , చెన్నూరు కోటపల్లి, జైపూర్ ,భీమారం మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొన్న జరిగిన రోడ్డు దుర్ఘటన ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన ఆర్టిఐ ఆక్టివిస్ట్ అశ్రఫ్‌ను పరామలర్శ

**మృతి చెందిన వారి సోదరుడు ఆర్టిఐ ఆక్టి విస్ట్ స్వర్గీయ డాక్టర్ అజీమ్ కుటుంబాన్ని ప్రగాఢ సంతాపం తెలిపిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్: బి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్ నగర్ మండలం టీచర్స్ కాలనీకి చెందిన ఆర్టిఐ ఆక్టివిస్ట్ హెచ్ఆర్డి ట్రైనర్, రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టిఐ అవార్డు గ్రహీత,ప్రభుత్వ ఉపాధ్యాయులు మహ మ్మద్ అష్రఫ్ మొన్న జరి గిన రోడ్డు ప్రమాద దుర్ఘట నలో వారి సోదరుడు ఆర్టిఐ ఆక్టివిస్ట్ డాక్టర్ అజీమ్ ను కోల్పోవడం బాధాకరంమని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. అదేవిధంగా ఆక్టివిస్ట్ మహమ్మద్ అష్రఫ్ కు తీవ్ర గాయాలై నడవలేని పరిస్థి తిలో ఉండడం దూరదృష్ట కరమని హరీష్ బాబు అన్నారు.ఈరోజు ఉపా ధ్యాయులు మొహమ్మద్, అష్రఫ్ నివాసానికి వెళ్లిన సిర్పూర్(టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అష్రఫ్ సోదరుడు స్వర్గీయ డాక్టర్ అజీమ్ కుటుంబాన్ని ప్రగాఢ సంతాపం ప్రకటిం చారు.అనంతరం మహ మ్మద్ అష్రాఫ్ తో మాట్లా డుతూ!ఆత్మస్థైర్యం కోల్పో కూడదని,ధైర్యాన్ని కల్పించారు.

## ఈ నెల 26, 27 తేదీలలో ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం**

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:


జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 9:30 గంటలకు చాకలి ఐలమ్మ జయంతి, 27వ తేదీన ఉదయం 9:30 గంటలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు,సంఘాల నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## అదానీ కంపెనీ యాజమాన్యంతో పండగ బోనస్ చర్చలు సఫలం

కాసిపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ అదానీ కంపెనీ యాజమాన్యం తో గురువారం దసరా పండుగ బోనస్ విషయం మై గుర్తింపు సంఘం అధ్యక్షుడు సత్య పాల్ రావు చర్చలు జరపగా పర్మనెంట్ లోడింగ్ కార్మికులకు రెండు సంవత్సరాల ఒప్పందంతో 2024-25 సంవత్సరానికి గానూ గతంలో ఉన్న 35,500 కు మొదటి ఏడాది 4000 కలిపి 39,500 రెండో ఏడాది 2000 కలిపి 41,500 ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకోగా కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాదికి 1000 రూపాయలు పెంచి 16,800 కు 1000 కలిపి 17,800 ఇవ్వడానికి ఒప్పందం జరిగింది ఈ చర్చలలో సెక్రటరీ భీమినీ మహేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు శంకర్ కాల్వ సతీష్ రెడ్డి యాజమాన్యం నుంచి హెచ్ ఆర్ హెడ్ ఆనంద్ కులకర్ణి పాల్గొన్నారు

# ఇక తెలంగాణ తల్లి ఫ్లైఓవర్



**హైదరాబాద్ :** హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ బుధవారం తీసుకున్న కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు తల్లి ఫ్లైఓవర్‌ను 'తెలంగాణ తల్లి ఫ్లైఓవర్'గా పేరు మార్చాలని సిఫారసు చేసిన తీర్మానించింది. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతలో జరిగిన సమావేశంలో 14 అజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. 1990ల చివరలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉండేవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెక్రటేరియట్ వద్ద రోజూ జరిగే ట్రాఫిక్ జామ్‌లు ప్రజలను ఇబ్బంది పెట్టేవి. దీని నుంచి ఉపశమనం కలిగించడానికి 1997లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. రూ.50 కోట్లు ఖర్చు అంచనా వేశారు. సెక్రటేరియట్ పాత గేట్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్ వరకు 2.3 కిలోమీటర్ల పొడవుతో, ఇది హైదరాబాద్‌లోని అతి పొడవైన ఫ్లైఓవర్‌గా రూపొందించారు. నిర్మాణం సమయంలో, అంబేద్కర్ విగ్రహాన్ని తాత్కాలికంగా తరలించడం, స్లిప్ రోడ్లు నిర్మించడం వంటి సవాళ్లు ఎదుర్కొన్నారు. ఫలితంగా ప్రాజెక్ట్ 7 సంవత్సరాలు ఆలస్యమైంది. చివరకు 2005 జనవరి 22న, కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఆయనే దీనికి 'తెలుగు తల్లి ఫ్లైఓవర్' అనే పేరు పెట్టారు, ఇది తెలుగు సంస్కృతి, తల్లి గౌరవానికి ప్రతీకంగా నిలిచింది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. అప్పటి నుంచి హైదరాబాద్ రవాణా వ్యవస్థలో కీలక భాగంగా మారింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 'తెలుగు తల్లి' పేరు మార్చాలని డిమాండ్ గట్టిగా వినిపించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసింది. బుధవారం జరిగిన సమావేశంలో 14 అజెండా అంశాలు 10 టేబుల్ ఐటమ్‌లు చర్చించారు. అందులో పేరు మార్పు ప్రధానమైనది. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం సిఫారసు చేశారు. ఈ నిర్ణయం త్వరలోనే అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు. మేయర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ, "ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచుతుంది. హైదరాబాద్‌లోని ప్రతి నిర్మాణం మన రాష్ట్ర చరిత్రను స్మరించాలి" అని అన్నారు. మరోవైపు, ఈ ఫ్లైఓవర్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఫ్లైఓవర్ రెండు వైపులా ఆర్చ్‌లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆర్చ్‌లు తెలంగాణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే డిజైన్‌తో ఉంటాయని చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రూ.5 కోట్లు కేటాయించారు. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ చర్యలు ఫ్లైఓవర్‌ను కేవలం రవాణా మార్గంగా కాకుండా, టూరిస్ట్ స్పాట్‌గా మారుస్తాయి. ఈ సమావేశంలో రైతీబౌలి- నానల్‌నగర్ జంక్షన్ వద్ద మల్టీ-లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి 398 కోట్ల రూపాయలు కేటాయించారు. రసూల్పురాలో జ-షేప్ ఫ్లైఓవర్‌కు 150 కోట్ల రూపాయలు ఆమోదం తెలిపారు.

# ట్రాఫిక్ రద్దీ తగ్గించి పండుగను సంతోషంగా జరుపుకుందాం

**ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**



**సిద్దిపేట :** పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటించాలిరోడ్డుకు వచ్చిపోయే ప్రజలకు ఇబ్బందికరంగా షాపుల యజమానులు బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దు.షాపుల ముందు డీజే బాక్సులు పెట్టవద్దుడిజె సౌండ్, సౌండ్ పొల్యూషన్ వల్ల ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దు.షాపింగ్ మాల్ ఇతర షాపుల యజమానులు తాత్కాలికంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పెద్దపెద్ద షాప్ ల వద్ద సెక్యూరిటీ గార్డును పెట్టుకోవాలిసిద్దిపేట ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్.దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆలయాలు, షాపింగ్ మాల్స్, మార్కెట్లు, రోడ్లపైకి వస్తారు. ఈ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రజలందరూ సహకరించి, స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే ఈ రద్దీని సులభంగా నియంత్రించవచ్చు. అడ్డదిడ్డంగా వాహనాలు పార్క్ చేస్తే:ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతుంది. వాహనదారులకే ఇబ్బందులు వస్తాయి.వాహనాలను ప్రత్యేకంగా గుర్తించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే పార్క్ చేయండి.రహదారుల మధ్యలో, మార్కెట్ రోడ్లలో, దేవాలయాల సమీపంలో వాహనాలు అడ్డుగా నిలపకండి.ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించండి.అత్యవసర వాహనాలకు అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు మొదలైనవి వెంటనే దారి ఇవ్వండి. ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు:పాత బస్టాండ్, సుభాష్ రోడ్డుకు కేవలం బైకులు మాత్రమే అనుమతి. ఆటోలు, కార్లకు ప్రవేశం లేదు.పుష్పాంజలి ఎక్స్ రోడ్డు, సుభాష్ రోడ్డుకు బైకులకే అనుమతి. ఫోర్ వీలర్స్, ఆటోలు అనుమతి లేదు.మార్కెట్, మాంగల్య షాపింగ్ మాల్ వరకు కేవలం బైకులు మాత్రమే వెళ్లవచ్చు. ఆటోలు, కార్లు నిషేధం.సంతోషిమాత ఆలయం, సుభాష్ రోడ్డు వైపు బైకులు మాత్రమే అనుమతి.బురుజు, సుభాష్ రోడ్డు మార్గం కేవలం బైకులు మాత్రమే వాడాలి. ఇరువైపులా కార్లు, ఆటోలు అనుమతి లేదు.ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ఉదయం 10 గంటల లోపు సరుకులు దిచ్చుకోవాలి . తిరిగి రాత్రి 8 గంటల తర్వాత మాత్రమే ప్రవేశం ఉంటుంది. ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో ముందడుగు వేస్తేనే పండుగ సమయాన్ని సుఖశాంతులతో గడపవచ్చు సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు.

# నూతన సర్వీసుల మంజూరు వేగవంతం చేయండి

సీఎండీ ముషారఫ్ ఫరూఖీ,

నూతన సర్వీసులు, టైటిల్ ట్రాన్స్ ఫర్, సోలార్ నెట్ మీటరింగ్, ఖఓ సూర్య ఘర్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష..

నూతన ఎల్టీఎం సర్వీసుల ఛార్జింగ్ కోసం కొత్త విధానం..

బైక్ పై సీఎండీ బస్తీ బాట..





**హైదరాబాద్ :** నూతన సర్వీస్ కనెక్షన్ల కోసం పెండింగ్ లో వున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, దీని కోసం రేపు (శనివారం) ఇస్తున్న లైన్ క్లియరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం, చీఫ్ ఇంజినీర్, సూపరింటెండింగ్ ఇంజినీర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో నూతన సర్వీసులు, టైటిల్ ట్రాన్స్ ఫర్, సోలార్ నెట్ మీటరింగ్, పీఎం సూర్య ఘర్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 593 ఎల్టీఎం ఓ (అపార్ట్మెంట్/ లే అవుట్) దరఖాస్తులు డిపార్ట్మెంట్ వద్ద పెండింగ్ లో వున్నాయి. వాటిని వెంటనే రిలీజ్ చేయాలని ఆదేశించారు. గతం లో నూతన ఎల్టీఎం సర్వీసుల ఛార్జింగ్ కోసం ఫీడర్ ను నిలిపివేసేవారని, దాని వలన సరఫరా లో ఇబ్బందులు ఏర్పడేవన్నారు. నూతన సర్వీసుల ఛార్జింగ్ కోసం ఎప్పుడు పడితే అప్పుడు సరఫరా నిలిపివేయకుండా ఉండేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్టు సీఎండీ తెలిపారు. దీని ప్రకారం, ఎల్టీఎం కనెక్షన్లు ఛార్జ్ చేసేందుకు గాను శనివారం లైన్ క్లియరెన్స్ ఇవ్వనున్నామని సీఎండీ తెలిపారు. సంబంధిత అధికారులు ముందుగా లైన్ క్లియరెన్స్ షెడ్యూల్ ను రూపొందించి , ఏ ప్రాంతంలో ఎంత సేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారో ఆ ప్రభావిత ఫీడర్ల పరిధిలోని వినియోగదారులకు తెలియజేయాలని సీఎండీ ఆదేశించారు.ఎల్సీఅ సమయం లో చెట్ల కొమ్మలు కొట్టేయడం, డీటీఆర్ ల వద్ద ఏబీ స్విచ్ ల మరమ్మతులు సైతం చేపట్టాలని సీఎండీ తెలిపారు. సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రతి మంగళవారం, గురువారం నాడు సర్కిళ్ల వారీగా అత్యధికంగా సరఫరా ఫిర్యాదులు నమోదయ్యే ప్రాంతాల్లో పర్యటనలు చేస్తూ ఎల్టీ నెట్వర్క్ ను తనిఖీ లు చేయడం, స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సంస్థ పనితీరుని అడిగి తెలుసుకుంటున్నారు. దానిలో భాగంగా ఈ రోజు పాత బస్తీలోని హుస్సేనీ ఆలం, మొగల్ పురా పరిధిలోని బేహరుపియా బస్తీ, గొల్ల ఖిడికి బస్తీలోని చిన్న చిన్న గల్లీల్లో బైక్ మీద తిరుగుతూ నెట్వర్క్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ డా. నరసింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ రుద్ర హాస్పిటల్‌లో వైద్యం వికటించి మాల్కర్ అమృత అనే మహిళ మృతి

**మొత్తం బిల్లు చెల్లించే వరకు మృతదేహాన్ని ఇవ్వమని హాస్పిటల్ యజమాన్యం డిమాండ్ చేస్తున్నారని స్థానికులు తెలిపారు**





సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ పట్టణంలో ఉన్న రుద్ర హాస్పిటల్ లోవైద్యం వికటించి సీతానగర్ కి చెందిన మౌల్కర్ అమృత 40 అనే మహిళ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.బిల్లు మొత్తం చెల్లించే వరకు మృత దేహాన్ని అప్పగిం చేది లేదని రుద్ర హాస్పిటల్ యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారని స్థానికులు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వాతావరణ సూచిక ఆదేశాల మేరకు మరో రెండు రోజులు భారీ వర్షాలు

**బెజ్జూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**తాహసిల్దార్ రామ్మోహన్ రావు**





సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని బెజ్జూర్ బెజ్జూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ రామ్మోహన్ ఈరోజు మండలంలోని సుశీల కృష్ణ పల్లి వంతెన లను ఎంపీడీఓ ప్రవీణ్ తో కలిసి సందర్శించారు. పరిశీలించిన అనంతరం తాహసిల్దార్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ!వాతావరణ సూచన మేర కు మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని అన్నారు. ప్రజలు అప్రమ. త్తంగా ఉండాలని సూచిం చారు.మరో రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకా శం ఉన్నందున అత్యవ సరం ఉంటే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్ద న్నారు.వర్షాలు పడుతున్న ప్పుడు కరెంట్ వస్తువులకు దూరంగా ఉండాలని వాగు లు వంకలు, లేవల్ వంతె నలు దాటే ప్రయత్నంచేయ వద్దు అన్నారు.శిథిలావస్థ కు ఉండే ఇండ్లలో ఉండవ ద్దని వర్షాకాలం వేడి పదార్థాలను రక్షిత మంచి నీటి ని స్వీకరించాలని అన్నా రు. గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు సిబ్బంది గ్రామాల్లో ఉంటూ వర్షాల పరిస్థితి మరియు ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపించాలన్నారు. దీనితో ఆయా గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## మరో 2 రోజుల వానలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది

## ప్రేమపేరుతో నమ్మించి అత్యాచారం

**నల్గొండ :** హైదరాబాద్‌లోని తార్నాకలో దారుణం జరిగింది. ప్రేమ పేరుతో ముగ్గురు మైనర్ బాలికలను యాదగిరిగుట్టకు తీసుకెళ్లి అత్యాచారం చేశారు ముగ్గురు యువ కులు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలకు మాయమాటలు చెప్పి.. సదరు యువకులు బడి ఎగ్గొట్టేలా చేశారు. ఆ యువకుల మాటలు నమ్మిన బాలికలు స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. శనివారం యాదగిరిగుట్టకు దైవ దర్శనానికి తీసుకెళ్లి.. అక్కడ ముగ్గురు బాలికలపై ఆ యువకులు అత్యాచారానికి ఒడిగట్టారు. అనంతరం బాలికలను హైదరాబాద్‌లో వదిలిపెట్టి పరారయ్యారు. సాయంత్రం తార్నాకకు తిరిగొచ్చాక జరిగిన సంఘటనపై తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు బాలికలు. బాలికల పేరెంట్స్ ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు అల్వాల్ పోలీసులు. వారిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికలను మోసం చేసిన యువకులలో ఉఊఓఅ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు, షాపింగ్ మాల్‌లో పనిచేసే వంశీ, పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్ ఉన్నట్టు గుర్తించారు పోలీసులు. కాగా, ఈ ముగ్గురు నిందితులతో పాటు.. లాడ్జి ఓనర్‌ను అదుపులోకి తీసుకున్నారు